ఉచిత వైద్య శిబిరం



నిజాంపేట్‌: 4వ డివిజన్‌లో శనివారం జి.సురేంద్ర కుమార్‌యాదవ్‌ మిత్ర బృందం ఆధ్వర్యంలో శనివారం ఉచిత హెల్త్‌ క్యాంప్‌ నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు కొలన్‌ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్‌ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యుగంధర్‌రెడ్డి, సుబ్బు, శివ, వెంకట్రావ్‌, చంద్ర, పవన్‌, మహమూద్‌, మహేష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన మహిళా నేతలు



జగద్గిరిగుట్ట: సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు జగద్గిరిగుట్ట నుంచి మహిళలు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నాయకురాలు వరమ్మ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో శాంతి, ఝాన్సీ, సత్యలక్ష్మి, సులోచన, గడ్డమీది కళావతి, లక్ష్మి, సత్యలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



నమూనాలను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కుత్బుల్లాపూర్‌: చింతల్‌లోని త్రివేణి కిడ్స్‌ స్కూల్‌లో శనివారం సైన్స్‌ ఫెయిర్‌ను నిర్వహించారు. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులు 300 పైగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ఫెయిర్‌ను మేడ్చల్‌ మల్కాజిగిరి జిల్లా సైన్స్‌ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్నప్పటి నుంచే ప్రశ్నించి తెలుసుకునే విధంగా అలవాటు చేయాలన్నారు. అనంతరం స్కూల్‌ ప్రిన్సిపాల్‌ నళిని మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో, కళల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ ప్రాజెక్టులు సిద్ధం చేశారని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బారావు, వెంకట్రావు, శివ కీర్తన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఆర్‌ఐటీఎంలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు



అతిథులను సన్మానిస్తున్న కళాశాల చైర్మన్‌ లక్ష్మణ్‌రెడ్డి

దుండిగల్‌: దుండిగల్‌ ఎంఎల్‌ఆర్‌ఐటీఎం కళాశాలలో ఏఐఎస్‌టీఎం 2025 అంతర్జాతీయ సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో 270 మంది పరిశోధనా పత్రాలు సమర్పించగా 130 పత్రాలను ఎంపిక చేశారు. ముఖ్య అతిథి డీఆర్‌డీఓ సైంటిస్ట్‌ డాక్టర్‌ కిషోర్‌నాథ్‌, గౌరవ అతిథి డాక్టర్‌ ఎర్రెమ్‌ కుచెలు ఏఐ, స్మార్ట్‌ మాన్యుఫాక్చరింగ్‌, సస్టైనబుల్‌ టెక్నాలజీలపై విలువైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నెక్సా డిజిటల్‌ ఇంజినీరింగ్‌ డైరెక్టర్‌ సంతోష్‌ పరిశ్రమ–అకాడమిక్‌ భాగస్వామ్యంపై మాట్లాడారు. ఉత్తమ పరిశోధన పత్రాలను అందజేసిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఆర్‌ విద్యా సంస్థల చైర్మన్‌ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్‌ శ్రీధర్‌, ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ మురళీప్రసాద్‌, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

కూకట్‌పల్లి: కాంగ్రెస్‌ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్‌లు, డివిజన్‌ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్‌ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



జీడిమెట్ల పోస్టాఫీస్‌లో మహిళా సమ్మాన్‌ సేవింగ్‌ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కార్పొరేటర్‌ తారాచంద్రారెడ్డి



కుత్బుల్లాపూర్‌ డివిజన్‌లో జరిగిన వేడుకల్లో .. కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంతరెడ్డి తదితరులు



షాపూర్‌నగర్‌ ప్రధాన రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు

వనితా వందనం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- కేక్‌ కట్‌ చేసి చీరలు అందజేసిన నాయకులు
- వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్‌ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించి మహిళా ఉద్యోగులను సత్కరించారు. అదే విధంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వక్తలు అన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. – కుత్బుల్లాపూర్‌



చింతల్‌ వేంకటేశ్వర నగర్‌లోని బీపీఎస్‌ ఒలంపియాడ్‌ స్కూల్‌లో..



కొంపల్లిలో మహిళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో..



జీడిమెట్ల పోలీస్‌ స్టేషన్‌లో కేక్‌ కట్‌ చేస్తున్న మహిళా సిబ్బంది



చింతల్‌లోని లార్డ్‌ వెల్ఫేర్‌ ఆర్గనైజేషన్‌ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో..



వేంకటేశ్వరనగర్‌ సత్‌జ్ఞాన్‌ స్కూల్‌లో కేక్‌ కట్‌ చేస్తున్న మహిళా ఉపాధ్యాయిలు



బాచుపల్లి పోలీస్‌ స్టేషన్‌లో సీఐ ఉపేందర్‌ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందికి సత్కారం



హెచ్‌ఎంటీ డంపింగ్‌ యార్డులో పారిశుద్ధ్య కార్మికులతో కేక్‌ కట్‌ చేయిస్తున్న సాయికుమార్‌



ఎస్‌ఆర్‌నాయక్‌ నగర్‌ సత్యవాణి విద్యానికేతన్‌లో ..



సుభాష్‌నగర్‌ డివిజన్‌లో దుస్తులు అందజేస్తున్న కల్యాణి శ్రీనివాస్‌



దుండిగల్‌లోని అరుంధతి ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ మెడికల్‌ సైన్స్‌ ఆస్పత్రిలో..



సూరారం నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రిలో ..



సూరారం నార్త్‌ సిటీ హైస్కూల్‌లో.



సుభాష్‌నగర్‌లోని బోధివృక్షా స్కూల్‌లో..

మూత్రశాలకు వెళ్లేదెట్లా!



రంగారెడ్డినగర్‌: పాదచారులు, వాహనదారుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూత్రశాలల వద్ద అపరిశుభ్రత నెలకొంటోంది. రంగారెడ్డినగర్‌ డివిజన్‌ పరిధి గిరినగర్‌లోని శ్రీసిద్ధి వినాయక ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన మూత్రశాలల వద్ద చెత్త కుప్పలుగా పోయడంతో తీవ్ర దుర్గంధం వస్తుంది. మూత్రశాలలకు పక్కనే పలువురు మూత్రవిసర్జన చేస్తున్నారు. దీంతో బహిరంగ మూత్రవిసర్జనను అరికట్టాలని అధికారులు చేస్తున్న ప్రయత్నాలకు తూట్లు పడుతున్నాయి. ఇప్పటికైనా మూత్రశాలల సమీపంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటే వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ట్యాంక్‌పై నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

జగద్గిరిగుట్ట: అనుమానాస్పద స్థితిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ట్యాంక్‌పై నుంచి కింద పడి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని వాటర్‌ ట్యాంకర్‌ పైకి మధ్యాహ్నం ఓ గుర్తు తెలియని వ్యక్తి ఎక్కాడు. సదరు వ్యక్తి అక్కడి నుంచి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించారు. మృతుడి వయస్సు 40–45 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై గోధుమ రంగు షర్ట్‌, చాక్లెట్‌ కలర్‌ పాయింట్‌ ధరించాడని పోలీసులు తెలిపారు. అతను ఆత్మహత్య చేసుకున్నాడా? లేక జారీ పడ్డాడ అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిగరెట్‌ తాగవద్దన్నందుకు ఇనుప రాడ్డుతో దాడి

మోతీనగర్‌: సిగరెట్‌ సేవిస్తే వాసన వస్తుందని, ఇక్కడ తాగవద్దన్నందుకు ఓ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన అల్లాపూర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో జరిగింది. సీఐ సామల వెంకటరెడ్డి వివరాల ప్రకారం.. అల్లాపూర్‌ డివిజన్‌ వివేకానందనగర్‌ నుంచి పర్వత్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో రంగయ్య చికెన్‌ షాపును నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి సయ్యద్‌ షామిద్‌ షాపు ముందు సిగరెట్‌ తాగుతున్నాడు. స్మోకింగ్‌ వల్ల కొనుగోలుదారులు ఇబ్బంది పడతారని చికెన్‌షాపు యజమాని సయ్యద్‌కు చెప్పాడు. దీంతో నన్నే సిగరెట్‌ తాగొద్దంటావా? అని వెళ్లిపోయిన సయ్యద్‌ తిరిగి రాత్రి 8.45 గంటలకు తన సోదరుడు, ఇద్దరు మిత్రులను తీసుకువచ్చి గొడవకు దిగాడు. సయ్యద్‌ షామిద్‌ ఓ ఇనుప రాడ్డుతో దాడి చేయటంతో యజమాని తలకు గాయాలయ్యాయి. సయ్యద్‌ షాహిద్‌పై గతంలో సనత్‌ నగర్‌లో ఒక కేసు, అల్లాపూర్‌ పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదైందని సీఐ తెలిపారు.

అంబీర్‌ చెరువులో మురుగునీరు కలవనీయొద్దు

ఎమ్మెల్యే వివేకానంద్‌

కుత్బుల్లాపూర్‌: అంబీర్‌ చెరువులో మురుగు నీరు కలువకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్‌ శాసనసభ విప్‌, ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌ అన్నారు. నిజాంపేటలోని అంబీర్‌ చెరువులో మురుగు నీరు చేరుతుందని శనివారం స్థానికులు ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం మిషన్‌ కాకతీయ పథకం కింద ఎన్నో చెరువులను అభివృద్ధి చేసిందన్నారు. మురుగు నీరు చేరకుండా అధికారులు వెంటనే కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్‌ మాజీ డిప్యూటీ మేయర్‌ ధనరాజ్‌ యాదవ్‌, బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్‌, ఇరిగేషన్‌ డీఈ నరేంద్ర, మున్సిపల్‌ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీకర్‌ గుప్తా, జశ్వంత్‌, సాంబశివారెడ్డి, శిల్ప, సాయి, ప్రదీప్‌, గురుమూర్తి, ఎస్‌ఆర్‌ఐ కాలనీ వాసులు సాయిరాజ్‌, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్ర రావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ముగిసిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



పూజలో పాల్గొన్న భక్తులు

కుత్బుల్లాపూర్‌: జీడిమెట్ల డివిజన్‌ గోదావరి హోమ్స్‌ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం ఏడు గంటలకు మూర్తి కుంభారాధన, సుదర్శన, నరసింహ హోమం, మహా పూర్ణాహుతి, 108 కలశాలతో శ్రీవారి అభిషేకం (చక్రస్నానం) నిర్వహించారు. మధ్యాహ్నం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ కమిటీ ప్రతినిధులు సాయంత్రం ద్వాదశారాధన, సప్తవరణం, శ్రీ పుష్పయాగం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వసూళ్లకు వేళాయే !

పురపాలికలు, జీపీల్లో పన్నుల టార్గెట్‌ రూ.209.40కోట్లు

- వసూలైన పన్ను రూ.169.66 కోట్లు
- నెలాఖరుకల్లా మిగిలిన పన్ను వసూళ్లపై కసరత్తు
- రోజువారీ మానిటరింగ్‌పై ప్రత్యేక చర్యలు



సాక్షి,సిటీబ్యూరో: నగర శివారు 13 పురపాలక సంఘాలు, 34 గ్రామ పంచాయతీల్లో 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల ద్వారా రూ.209.40 కోట్లు లక్ష్యంగా అధికార యంత్రాంగం నిర్ణయించింది. కానీ రూ.169.66 కోట్లు మాత్రమే వసూలైంది. మిగతా పన్నులు రూ.39.74 కోట్లు ఈ నెలాఖరుకల్లా వసూలు చేసేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికతో సంబంధిత పురపాలక సంఘాలు, జీపీలు ముందుకు సాగుతున్నాయి. మార్చి నెలాఖరుకల్లా 100 శాతం పన్నులు వసూలు చేయాలన్న లక్ష్యాన్ని పూర్తి చేసేలా రోజువారీ మానిటరింగ్‌పై కసరత్తు చేస్తున్నాయి.



పన్నులు ఇలా..

నగర శివారు మేడ్చల్‌, మల్కాజిగిరి జిల్లాలో 4 మున్సిపల్‌ కార్పొరేషన్లు, 9 మున్సిపాలిటీలు ఉండగా.. ఈ పట్టణాల్లో ఇంటిపన్నుతో సహా వివిధ పన్నుల రూపేణా వసూలయ్యే నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టేలా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

- బోడుప్పల్‌, పీర్జాదిగూడ, జవహర్‌నగర్‌, నిజాంపేట్‌ మున్సిపల్‌ కార్పొరేషన్లతో పాటు పోచారం, తూముకుంట, నాగారం, మేడ్చల్‌, కొంపెల్లి, ఘట్కేసర్‌, గుండ్లపోచంపల్లి, దమ్మాయిగూడ, దుండిగల్‌ మున్సిపాలిటీలో వివిధ పన్నుల ద్వారా రూ. 198.45 కోట్లు వసూలు చేయాలని మున్సిపల్‌ యంత్రాంగం నిర్ణయించినప్పటికీ, రూ.162.09 కోట్లు మాత్రమే వసూలైంది.
- 34 గ్రామ పంచాయతీల్లో 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.95 కోట్లు లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ, ఇప్పటి వరకు రూ.7.57 కోట్లు వసూలు చేశారు. పట్టణాలు, గ్రామ పంచాయతీల్లో లక్ష్యానికి అనుగుణంగా మిగతా పన్నులను ఈ నెలాఖరు వరకు వసూలు చేయాలని నిర్ణయించారు.

అభివృద్ధి కార్యక్రమాలు.. ఇతర ఖర్చులు

నగర శివారులోని 13 పురపాలక సంఘాలు, 34 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీత భత్యాలు, కరెంట్‌ బిల్లులతో సహా ఇతరత్రా ఖర్చులు, బిల్లుల చెల్లింపులకు ప్రధాన ఆదాయ వనరు పన్నులు కావడంతో వాటి వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్‌ చేపట్టేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే జిల్లాలోని పలు గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల నుంచి 5 నెలల జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – పంచాయతీల్లోనే కాకుండా పలు పురపాలక సంఘాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ, వీధిలైట్లు, రోడ్ల మరమ్మతులు తదితర కార్యక్రమాల నిర్వహణపనులు కూడా సంబంధిత జీపీలు ,పురపాలక సంఘాలు చూసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం పాలకవర్గాలు లేకపోవటంతో ఆ భారం సంబంధిత ఉద్యోగులపై పడుతోంది. ఈ నేపథ్యంలోనే పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.